నిబంధన

దేవుని పరిశుద్ధ నామమునకు మహిమ కలుగును గాక!

బంధం అంటే అది ఒక బంధుత్వము. ప్రతి Relationship కు నియమాలు ఉంటాయి. నియమం ఉండే బంధమే నిబంధన.

ఇది ఒక చట్టంలాంటిది. ఉల్లంఘిస్తే ఖచితంగా శిక్ష ఉంటుంది.

1. **ఏదేను నిబంధన – తినవచ్చు / తినకూడదు:**

ఆది 2:16,17 మరియు దేవుడైన యెహోవా ఈ తోటలో నున్న ప్రతి వృక్ష ఫలములను నీవు నిరభ్యంతరముగా తినవచ్చును; అయితే మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములను తినకూడదు; నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని నరుని కాజ్ఞాపించెను.

కాని ఆదాము హవ్వలు ఈ నిబంధనను అతిక్రమించారు. కనుక దేవుడు వారికి శిక్షను ప్రకటించారు.

I. **ఆదామునకు శిక్ష: ఆది 3:17, 18, 19** ఆయన ఆదాముతో నీవు నీ భార్యమాట విని తినవద్దని నేను నీ కాజ్ఞాపించిన వృక్షఫలములు తింటివి గనుక

1. **నీ నిమిత్తము నేల శపింపబడియున్నది;**
2. **ప్రయాసముతోనే నీవు బ్రదుకు దినములన్నియు దాని పంట తిందువు;**
3. **అది ముండ్ల తుప్పలను గచ్చపొదలను నీకు మొలిపించును; పొలములోని పంట తిందువు;**
4. **నీవు నేలకు తిరిగి చేరువరకు నీ ముఖపు చెమట కార్చి ఆహారము తిందువు;**
5. **ఏలయనగా నేలనుండి నీవు తీయబడితివి; నీవు మన్నే గనుక తిరిగి మన్నైపోదువని చెప్పెను.**

II. **హవ్వకు శిక్ష: ఆది 3:16** ఆయన స్త్రీతో

1. **నీ ప్రయాసమును నీ గర్భవేదనను నేను మిక్కిలి హెచ్చించెదను;**
2. **వేదనతో పిల్లలను కందువు;**
3. **నీ భర్తయెడల నీకు వాంఛ కలుగును;**
4. **అతడు నిన్ను ఏలునని చెప్పెను.**

III. **సర్పముకు శాపము: ఆది 3:14,15** అందుకు దేవుడైన యెహోవా సర్పముతో నీవు దీని చేసినందున

1. **పశువులన్నిటిలోను భూజంతువు లన్నిటిలోను నీవు శపించబడినదానివై నీ కడుపుతో ప్రాకుచు**
2. **నీవు బ్రదుకు దినములన్ని మన్ను తిందువు.**

3. **మరియు నీకును స్త్రీకిని నీ సంతానమునకును, ఆమె సంతానమునకును వైరము కలుగజేసెదను.**
4. **అది నిన్ను తలమీద కొట్టును;**
5. **నీవు దానిని మడిమె మీద కొట్టుదువని చెప్పెను.**

2. **నోవాహు తో నిబంధన- ధనుస్సు తో మేఘము నిత్య నిబంధన:**

ఆది 9:15,16 అప్పుడు నాకును మీకును సమస్త జీవరాసులకును మధ్యనున్న నా నిబంధనను జ్ఞాపకము చేసికొందును గనుక సమస్త శరీరులను నాశనము చేయుటకు ఆలాగు ప్రవాహముగా నీళ్లు రావు ఆ ధనుస్సు మేఘములో నుండును. నేను దాని చూచి దేవునికిని భూమి మీదనున్న సమస్త శరీరులలో ప్రాణముగల ప్రతి దానికిని మధ్యనున్న నిత్య నిబంధనను జ్ఞాపకము చేసికొందుననెను.

3. **అబ్రాహముతో నిబంధన- 10 సార్లు:**

ఆది 15:7 మరియు ఆయన నీవు ఈ దేశమును స్వతంత్రించుకొనునట్లు దాని నీకిచ్చుటకు కల్దీయుల ఊరను పట్టణములో నుండి నిన్ను ఇవతలకు తీసికొని వచ్చిన యెహోవాను నేనే అని చెప్పినప్పుడు

ఆది 17:2,22 నాకును నీకును మధ్య నా నిబంధనను నియమించి నిన్ను అత్యధికముగా అభివృద్ధి పొందించెదనని అతనితో చెప్పెను. దేవుడు అబ్రాహాముతో మాటలాడుట చాలించిన తరువాత అతని యొద్దనుండి పరమునకు వెళ్లెను.

ఆది 15:5,21 మరియు ఆయన వెలుపలికి అతని తీసికొని వచ్చి నీవు ఆకాశము వైపు తేరిచూచి నక్షత్రములను లెక్కించుటకు నీ చేతనైతే లెక్కించుమని చెప్పి నీ సంతానము ఆలాగవునని చెప్పెను. అమోరీయులను కనానీయులను, గిర్గాషీయులను, యెబూసీయులను నీ సంతానమున కిచ్చియున్నానని అబ్రాముతో నిబంధన చేసెను.

ఆది 17:10,11 నాకును నీకును నీ తరువాత నీ సంతతికిని మధ్య మీరు గైకొనవలసిన నా నిబంధన యేదనగామీలో ప్రతి మగవాడును సున్నతి పొంద వలెను. మీరు మీ గోప్యాంగ చర్మమున సున్నతి పొందవలెను. అది నాకు నీకు మధ్యనున్న నిబంధనకు సూచనగా ఉండును.

4. **మోషేతో నిబంధన:**

నిర్గమ 19:6 సమస్త భూమియు నాదే గదా. మీరు నాకు యాజక రూపకమైన రాజ్యముగాను పరిశుద్ధమైన జనము గాను ఉందురని చెప్పుము; నీవు ఇశ్రాయేలీయులతో పలుక వలసిన మాటలు ఇవే అని చెప్పగా

5. **ఇశ్రాయేలు తో నిబంధన:**

1 రాజులు 19:10 అతడు ఇశ్రాయేలు వారు నీ నిబంధనను త్రోసి వేసి నీ బలిపీఠములను పడగొట్టి నీ ప్రవక్తలను ఖడ్గము చేత హతము చేసిరి. సైన్యముల కధిపతియు దేవుడునగు యెహోవా కొరకు మహా రోషముగల వాడనై నేను ఒకడను మాత్రమే మిగిలి యుండగా వారు నా ప్రాణమును కూడ తీసి వేయుటకై చూచుచున్నారని మనవి చేసెను.

6. **పాలస్తీనా తో నిబంధన:**

ద్వితీయో 30:3 నీ దేవుడైన యెహోవా చెరలోని మిమ్మును తిరిగి రప్పించును. ఆయన మిమ్మును కరుణించి నీ దేవుడైన యెహోవా ఏ ప్రజలలోనికి మిమ్మును చెదరగొట్టినో వారిలోనుండి తాను మిమ్మును సమకూర్చి రప్పించును.

7. **దావీదుతో నిబంధన:**

2 సమూ :7:16 అతడు నా నామ ఘనతకొరకు ఒక మందిరమును కట్టించును; అతని రాజ్య సింహాసనమును నేను నిత్యముగా స్థిరపరచెదను;

2 సమూ 7:13 నీ మట్టుకు నీ సంతానమును నీ రాజ్యమును నిత్యము స్థిరమగును; నీ సింహాసనము నిత్యము స్థిరపరచబడును అనెను.

8. **క్రొత్త నిబంధన:**

యిర్మియా 31:34 నేను వారికి దేవుడనై యుందును వారు నాకు జనులగుదురు; వారు మరి ఎన్న డును యెహోవాను గూర్చి బోధనొందుడము అని తమ పొరుగువారికిగాని తమ సహోదరులకుగాని ఉపదేశము చేయరు; నేను వారి దోషములను క్షమించి వారి పాప ములను ఇక నెన్నడును జ్ఞాపకము చేసికొనను గనుక అల్పులేమి ఘనులేమి అందరును నన్నెరుగుదురు; ఇదే యెహోవా వాక్కు.

9. **పాత నిబంధన:**

రాతి పలకలు – ద్వితీ 9:11,15 ఆ నలువది పగళ్లు నలువది రాత్రులు గడచినప్పుడు **యెహోవా నిబంధన సంబంధమైన పలకలైన ఆ రెండు రాతిపలకలను నాకప్పగించి నేను తిరిగి ఆ కొండ దిగి వచ్చితిని కొండ అగ్ని చేత కాలుచుండెను, ఆ రెండు నిబంధన పలకలు నా రెండు చేతులలో ఉండెను.**

2 కొరింథీ 5:17 కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి **పాతవి గతించెను, ఇదిగో క్రొత్త వాయెను;**

10. క్రొత్త నిబంధన:

హృదయ పలకలు

హెబ్రీ 8:11 ఆ దినములైన తరువాత ఇశ్రాయేలు ఇంటివారితో నేను చేయబోవు నిబంధన యేదనగా;వారి మనస్సులో నా ధర్మవిధులను ఉంచెదను. **వారి హృదయములమీద వాటిని వ్రాయుదును.** నేను వారికి దేవుడునై యుందును వారు నాకు ప్రజలై యుందురు.

క్రొత్త నిబంధన రక్తము: లూకా 22:20 ఆ ప్రకారమే భోజనమైన తరువాత ఆయన గిన్నెయు పట్టు కొనిఈ గిన్నె మీకొరకు చిందింపబడుచున్న నా రక్తము వలన నైన క్రొత్త నిబంధన.

ఆయన క్రొత్తనిబంధనకు మధ్యవర్తియై యున్నాడు: హెబ్రీ 9:15 ఈ హేతువుచేత మొదటి నిబంధన కాలములో జరిగిన అపరాధములనుండి విమోచనము కలుగుటకై ఆయన మరణము పొందినందున పిలువబడిన వారు నిత్యమైన స్వాస్థ్యమును గూర్చిన వాగ్దానమును పొందు నిమిత్తము **ఆయన క్రొత్తనిబంధనకు మధ్యవర్తియై యున్నాడు.**